

దహెగాంలో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు



దహెగాంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎస్పీఎం క్రీడా మైదానంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

# ఘనంగా సద్దుల బతుకమ్మ

కాగజ్‌నగర్ పట్టణంలోని వివిధ కాలనీల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలు సేకరించి భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో సద్దుల బతుకమ్మ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సతీమణి కోనేరు రమాదేవిలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు శుకాంక్షలు తెలిపారు. కొందరు మహిళలు , యువతులు సెల్ఫి దిగారు. అంతకు ముందు ఎమ్మెల్యే కోనప్ప భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

దహెగాం,అక్టోబర్22: మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మహిళలు ఉదయాన్నే తీరొక్క పూలను సేకరించి నియమనిష్టలు పాటించి బతుకమ్మలను పేర్చారు. గ్రామాల్లోని కూడళ్లు, దేవాలయాల వద్ద ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి సాయంత్రం మండపాల వద్దకు శోభాయాత్రగా బతుకమ్మలను తీసుకవచ్చి మహిళలు ఉత్సాహంగా ఆడి పాడారు.

బెజ్జూర్, అక్టోబర్ 22 : ఎంగిలి పూలతో ప్రారంభించిన బతుకమ్మలు రోజుకో పేరుతూ గౌరమ్మ తల్లి బతుకమ్మల రూపంలో దర్శనమిస్తూ ఆనవాయితీగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల బతుకమ్మ సంబురాలను ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. యువతులు, మహిళలు తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మలను అందంగా పేర్చారు. బతుకమ్మలకు అగరువత్తులు ముట్టించి, కొబ్బరి కాయలతో గౌరమ్మకు పూజులు చేసి చౌరస్తాలలో బతుకమ్మలను పెట్టి భక్తి పాటలతో ఆడి పాడారు. అనంతరం సమీప వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తిరిగి ఇంటికి వచ్చిన అనంతరం తయారు చేసిన సత్తు పిండిని పంచి పెట్టారు.



కుకుడ వాగులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ప్రసాదం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప



బతుకమ్మ కోసం పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు



ఎమ్మెల్యే కోనప్పకు తిలకం దిద్దుతున్న వేద పండితులు

## సంతలో పండుగ సందడి



సంతలో అలంకరణల సామగ్రి కొనుగోలు చేస్తున్న యువతులు

బెజ్జూర్, అక్టోబర్ 22 : మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మ, సోమవారం విజయదశమి దసరా పండుగ సంబురాల నేపథ్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వారసంతలో కొనుగోలుదారులతో సందడిగా మారింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా యువతులు అలంకర ణాలకు సంబంధించిన వస్తువులు, కొప్పులో పెట్టుకునేందుకు చామంతి పూలు కొనుగోలు చేస్తూ సందడిగా కనిపించారు. మరో వైపు దసరా పండుగ సందర్భంగా ముగ్గులు వేసేందుకు రంగులు కొనుగోలు చేశారు.



ముగ్గుల కోసం రంగులు కొంటున్న మహిళలు



బతుకమ్మతో ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవి



కుకుడలో తీరొక్క పూలతో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు



కుకుడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కుకుడ వాగులో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు